తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, జనవరి 27, 2025 | సంపుటి-1 సంచిక-46 పేజీలు - 11
The Largest Readers Local Digital



# మూడు ముక్కలాట!

## కాంగ్రెస్‌లో గ్రూపులుగా విడిపోయిన కార్యకర్తలు

- విచారణ కమిటీ వేసిన టీపీసీసీ చీఫ్
- అమీన్‌పూర్‌లో కార్యకర్తలతో కమిటీ సమావేశం
- హాజరుకాని గూడెం వర్గీయులు
- అభిప్రాయాల సేకరణలో కమిటీ

2



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న గ్రూపు విబేధాలు పార్టీ అధిష్టానాన్ని సైతం కలవర పెడుతోంది. మంత్రి దామోదర రాజనర్సింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో కాంగ్రెస్‌లో కుమ్ములాటలు తారాస్థాయికి చేరడం పట్ల టీపీసీసీ సీరియస్‌గా చర్యలు తీసుకునేందుకు పూనుకుంది. పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ప్రధానంగా కాట శ్రీనివాస్‌గౌడ్, నీలం మధు గ్రూపులు కొనసాగగా, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో మూడు వర్గాలుగా చీలిపోయింది. మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరకముందు కూడా గ్రూపు తగాదాలు కొనసాగాయి. బీఆర్ఎస్ కండువాతో గెలుపొందిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరాకనే గ్రూపు తగాదాలు మరింత పెరిగాయని పలువురు కాంగ్రెస్ నేతలు వాపోతున్నారు. దీంతో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ మూడు ముక్కలుగా విడిపోయింది.

- (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



# ఇందిరమ్మ రాజ్యం.. ఇంటింటా సౌభాగ్యం

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం
- విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు
- త్వరలో సింగూరు పంట కాలువల పనులు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

11



## నింగికి ఎగిసిన ఉద్యమ కెరటం

మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ మృతి

- తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం
- సమాజాన్ని మేల్కొలిపిన కలం వీరుడు

10

## రాజ్యాంగానికి బీజేపీతోనే ప్రమాదం

- అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహమంటున్న మోడీ
- నల్లచట్టాలను అమలు చేస్తున్న కేంద్రం
- సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కారత్

11





# రాజకీయం కాదు అభివృద్ధి చేస్తా



## అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటా

- ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా తీసుకురావాలనే లక్ష్యం
- విద్యారంగంలో సంస్కరణలకు కృషి చేస్తా
- పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతా
- ఈ జీవితం పట్టభద్రుల అభివృద్ధికే అంకితమిస్తా
- అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి

3,4 లో

మనసున్న మహారాజు, దానగుణంలో మేటి, విద్యావేత్త, విద్యాసంస్థల నిర్వాహకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి. అల్ఫోర్స్ విద్యాసంస్థల యజమానిగా ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేశారు. "34 సంవత్సరాలుగా విద్యారంగంపై విశేష అనుభవం కలిగిన వారు. ఎంతో మంది పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకుడిగా దార్శనికత కలిగిన చైర్మన్ వి.నరేందర్ రెడ్డి త్వరలో జరగనున్న కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఈనేపథ్యంలో డాక్టర్ వి నరేందర్ రెడ్డిపై సిరి న్యూస్ ప్రత్యేక కథనం..

- (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)